# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 31 పేజీలు - 6 బుధవారం 25 డిసెంబర్ 2024


## కూల్చివేతలు, అరెస్టులు తప్ప ఏంమున్నాయ్ : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మండిపడ్డారు. అసలు తెలంగాణలో ఏం జరుగుతున్నది అంటూ ప్రశ్నించారు. కూల్చివేతలు, ఎగవేతలు, కరెంటు కోతలు, చిన్నారుల చావులు, కోడెల అమ్మకాలు, అల్లర్లు, అబద్ధాలు, పగలు, ప్రతీకారాలు, దాడులు, దౌర్జన్యాలు, ధర్నాలు, దీక్షలు, ఢిల్లీ టూర్లు, అప్పులు, తప్పులు, డైవర్షన్లు, స్టంట్లు, బూతులు, లూటీలు, కేసులు, అరెస్టులు.. ఇవేనా? ఇంకేమైనా ఉంటే చెప్పండి అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.




## 8న వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లుపై తొలిసారి సమావేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 24:** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్ తోపాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేడ్కర్‌ను అవమానించిన అమిత్‌షాను తొలగించాలి

- ఖమ్మం నిరసన కార్యక్రమంలో భట్టి డిమాండ్

**తొలి అక్షరం/ఖమ్మం,డిసెంబర్24:** అంబేద్కర్ అవమానించిన, ఈ దేశ రాజ్యాంగాన్ని అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోనూ అమిత్ షా వాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ నిరసన ర్యాలీ నిర్వహించింది. నిరసన ర్యాలీలో రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయన్నారు. నిండు సభలో ఈ దేశ రాజ్యాంగాన్ని దేశానికి మార్గదర్శకులుగా నిలిచిన అంబేద్కర్‌ను అవమానించిన అమిషాపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్నదంటే అందుకు ఈ దేశ రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. అంబేద్కర్ వంటి మహనీయులు.. ఈ దేశంలో ప్రతి ఒక్క పౌరుడు గర్వంగా తిరిగేలా స్వేచ్ఛగా జీవించేలా రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. కుల మతాలకతీతంగా ప్రాంతాలకు అతీతంగా నేడు దేశంలో ప్రతి ఒక్క



పౌరుడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని.. ఇందుకు మన రాజ్యాంగమే ప్రధాన కారణమని చెప్పారు. ఈ హక్కులను కాల రాయాలని ఈ రాజ్యాంగాన్ని ఉల్లంఘించాలని భారతీయ జనతా పార్టీ ఎన్నో కుట్రలు కుతంత్రాలు చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపైన దేశవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతోందన్నారు. ఈ దేశానికి హోం మంత్రిగా ఉండి బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేసిన అమిత్‌షాపై వెంటనే చర్యలు తీసుకోవాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు



**తొలి అక్షరం/విశాఖపట్టణం,డిసెంబర్24:** పశ్చిమ మధ్య, దానిని ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరాల వెంబడి ఈ అల్పపీడనం కొనసాగుతోంది. రాగల 24 గంటలలో నైరుతి బంగాళాఖాతం, దానిని నానుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో బలహీనపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురవనున్నాయి. నేడు అల్లూరి అనకాపల్లి, కాకినాడ, పశ్చిమగోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు

వివరాలు 2లో

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి
- మొబైల్ యాప్‌లో లబ్దిదారుల పేర్లు నమోదు
- గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొస్తామని పొంగులేటి చెప్పారు. జిల్లాకు ఒక ప్రాజెక్టు డైరెక్టర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోయినప్పటికీ నాలుగేళ్లలో 20లక్షల ఇళ్లు నిర్మించి తీరుతామని మంత్రి పునరుద్ఘాటించారు. హిమాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి సమీక్ష నిర్వహించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన

వివరాలు 2లో




## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

- రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్




## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

- మేడిగడ్డపై భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులు కొట్టివేత
- విచారణ జనవరి 7కు వాయిదా



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్24:** బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టులో ఊరట లభించింది. ఈ మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను సస్పెండ్ చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భూపాలపల్లి కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు సరైనవి కావని హైకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఫిర్యాదుదారుడు నాగవెల్లి లింగమూర్తికి నోటీసులు జారీ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కూలిన ఘటనపై భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగా.. తాజాగా ఆ నోటీసులను సస్పెండ్ చేస్తూ

వివరాలు 2లో

## ధరలపై ప్రభుత్వం కుంభకర్ణ నిద్ర

- ఎక్స్ వేదికగా మండిపడ్డ రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్24:** ధరలు పెరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పెరుగుతున్న ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతోందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. 'కొన్ని రోజుల క్రితం స్థానిక కూరగాయల మార్కెట్‌కు వెళ్లాను. అక్కడ సామాన్యులను కలిసి మాట్లాడాను. పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకు వారు రాజీ పడాల్సి వస్తుంది. గతంలో రూ.40 ఉండే కిలో వెల్లుల్లి ధర ప్రస్తుతం రూ.400 పలుకుతోంది. ఇలా ధరలు పెరిగిపోతుంటే.. ప్రజలు ఇంక పొదుపు ఏం చేయగలుగుతారు. ద్రవ్యోల్బణం పెరగడం తో సామాన్యుడి వంట గది బ్జడెట్ వారి చేయి దాటిపోతోంది. కేందప్రభుత్వం ధరలను నియం త్రించకుండా.. కుంభకర్ణుడిలా నిద్రపోతోంది' అని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇటీవల గిరినగర్‌లోని కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. అక్కడ సామాన్యులతో ధరల పెరుగుదలపై చర్చించారు. అంతేకాకుండా దానివల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. ధరలు పెరగడంతో ఆహారపు అలవాట్లను మార్చుకోవాల్సి వస్తుందని ఈసదర్భంగా కొందరు మహిళలు రాహుల్‌కు తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ మంగళవారం చిక్కడపల్లి పోలీసుల ముందు విచారణకు హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు పీఎస్‌కు చేరుకున్న బన్నిని తొక్కిసలాట ఘటన.. అనంతరం జరిగిన పరిణామాలపై పోలీసులు విచారిస్తున్నారు. గంటన్నర్నకుపైగా విచారణ కొనసాగుతోంది. అడ్వొకేట్ అశోక్ రెడ్డి, ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్ సమక్షంలో సెంట్రల్ జోన్ డీసీపీ

వివరాలు 2లో






## అక్రిడేషన్ కార్డుల గడువు మరో 3 నెలలు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డు) గడువును మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎస్.హరీశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీతో అక్రిడిటేషన్ కార్డుల గడువు ముగియనుంది. గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు జనవరి 1, 2025 నుంచి మార్చి 31, 2025 వరకు అక్రిడిటేషన్ కార్డుల గడువును పొడిగిస్తూ ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు సంబంధిత అధికారులు సమాచారం అందజేశారు.

## జనవరిలో సిఎం దావోస్ పర్యటన

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జనవరిలో స్విట్జర్లాండ్ లో వెళ్లనున్నారు. 2025 జనవరి 20 నుంచి 24 వరకు స్విట్లర్జాండ్ లో పర్యటిస్తారు. దావోస్ లోని ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. సీఎం దావోస్ పర్యటనకోసం రూ.12కోట్ల 30లక్షల ను ప్రభుత్వం విడుదల చేసింది. తెలంగాణకి పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ లో పర్యటిస్తున్నారు .సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నతాధికారులు వెళ్లనున్నారు. సదస్సులో ప్రముఖ గ్లోబల్ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో రేవంత్ సమావేశం కానున్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల కలిగే అవకాశాలు, ప్రయోజనాల గురించి వారికి వివరించనున్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

కురవనున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. బుధవారం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని జగన్నాథ్ కుమార్ తెలిపారు. కోస్తా తీరం వెంబడి గంటకి 35 నుంచి 45 కిలోమీటర్లు, గరిష్టంగా 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. కోస్తా ఆంధ్ర తీరంలో ఉన్న అన్ని పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నేడు, రేపు కోస్తా తీరంలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. దాదాపు 5-6 రోజులుగా మత్స్యకారులు వేటకు వెళ్లడం లేదు. మరో 3-4 రోజులు కూడా పడవలు ఒడ్డుకే పరిమితం కనున్నాయి. ఇక భారీ వర్షాలు కురిసే జిల్లాలలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## అల్లు అర్జున్‌పై కక్షపూరిత ధోరణి

**- రేవంత్ సర్కార్ తీరుపై అనుమానాలు**

**- కిమ్స్‌లో బాలుడు శ్రీతేజకు ఈటెల పరామర్శ**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** కిమ్స్‌లో చికిత్స పొందుతున్న రేవతి కుమారుడు శ్రీతేజ్‌ను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ ఉదయం పరామర్శించారు. ఆయన తండ్రి భాస్కర్‌కు ధైర్యం చెప్పారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్... జరిగిన ఘటన దురదృష్టకరమన్నారు. సినిమా, రాజకీయ, క్రికెట్ ప్రముఖులు ఎక్కడకు వెళ్లినా మాస్ ఫాలోయింగ్ ఉంటుందని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే ప్రభుత్వం మాత్రం అల్లు అర్జున్ విషయంలో కక్ష కట్టిందా అన్నట్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. కేసు నడుస్తున్న టైంలో కావాలని సెలబ్రెటీలను తీసుకొచ్చి స్టేషన్‌లో గంటలు గంటలు కూర్చోబెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు. అల్లు అర్జున్ కేసును ఆసరాగా తీసుకొని మొత్తం సినిమా పరిశ్రమనే ప్రభుత్వం టా÷-గ్గ÷ట్ చేసిందా అన్నట్టు అనుమానం కలుగుతోందని ఆరోపించారు. జరిగిన ఘటన బాధాకరమన్న ఈటల రాజేందర్.... భాస్కర్ కుటుంబాన్ని ఆదుకోవడం, శ్రీతేజ్ వైద్య ఖర్చులు పూర్తిగా చెల్లించే బాధ్యతను అల్లు అర్జున్ తీసుకోవాలని సూచించారు. ఇకపై సెలబ్రెటీలు టూర్‌లు ఉండేటప్పుడు దానికి తగ్గట్టుగానే భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.




## హైకోర్టులో కెసిఆర్, హరీష్ రావులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసు తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ బ్యారేజీ కూలిపోవడానికి ప్రధాన కారణం కేసీఆర్, హరీశ్ రావు, తదితరులని పేర్కొంటూ నాగవెల్లి రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ అంశం తమ పరిధిలోకి రాదని మేజిస్ట్రేట్ కోర్టు పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాజలింగమూర్తి జిల్లా కోర్టును ఆశ్రయించి రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన భూపాలపల్లి జిల్లా కోర్టు కేసీఆర్, హరీశ్ రావు, తదితరులకు నోటీసులు జారీ చేసింది. కాగా.. రివిజన్ పిటిషన్‌ను స్వీకరించే అధికారం భూపాలపల్లి జిల్లా కోర్టుకు లేదని వారు హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం భూపాలపల్లి జిల్లా కోర్టు జారీ చేసిన నోటీసులను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది.అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీష్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

## కొత్త సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ లబ్ది దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్దిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామని.. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు మంత్రి వెల్లడించారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు పొంగులేటి తెలిపారు.

## పోలీసు విచారణకు హాజరైన అల్లుఅర్జున్

(మొదటి పేజీ తరువాయి)

అల్లు అర్జున్‌ను విచారించారు. విచారణ సందర్భంగా పుష్పరాజ్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. తొక్కిసలాటలో రేవతి చనిపోయిన విషయం థియేటర్‌లో ఉన్నప్పుడు మీకు తెలియదా..? మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు..? రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా..? లేదా..? అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు..? రోడ్ షోకు పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు..? వంటి ప్రశ్నలు అడిగారు. విచారణలో అల్లు అర్జున్ వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేశారు. మొత్తం విచారణను వీడియో రికార్డింగ్ చేశారు. అయితే, పోలీసుల ప్రశ్నలకు బన్ని చెప్పే సమాధానాలు కీలకంగా మారనున్నాయి. మరోవైపు విచారణ అనంతరం అల్లు అర్జున్‌ను సంధ్య థియేటర్‌కు తీసుకెళ్లే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలిసింది. అక్కడ సీన్‌రీకన్‌స్ట్రక్షన్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు థియేటర్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ సవాలక్ష కొర్రీలు : మాజీ మంత్రి కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** ధాన్యం కొనుగోళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ సవాలక్ష కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. విషయంలో కొన్నది కాకరకాయ.. కొసిరింది గుమ్మడికాయ అన్నట్లు కాంగ్రెస్ సర్కార్ తీరు ఉన్నదని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అయితే ప్రభుత్వం కొన్నది 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని విమర్శించారు. రైతుభరోసా కింద ఎకరాకు ఏడాదికి రూ.15 వేల కోట్లకుగాను గత వానాకాలం, యాసంగి కలిపి ఎగ్గొట్టింది రూ.26 వేల కోట్లని చెప్పారు. క్వింటాలుకు రూ.500 బోనస్ అని రైతులలో ఆశలు రేపి దొడ్డు వడ్లకు.. తెడ్డు చూపి, సన్న వడ్లకు సవాలక్ష కొర్రీలు పెట్టి విదిలించింది కేవలం రూ.530 కోట్లని మండిపడ్డారు. అసలు రైతుకే భరోసా లేదని, ఇక కౌలు రైతులు, రైతుకూలీల ఊసెక్కడిదని ధ్వజమెత్తారు. కల్లాల వద్దకే కొనుగోళ్లతో కేసీఆర్ ప్రభుత్వంలో రైతుకు భరోసా కల్పించామన్నారు. కల్లోల కాంగ్రెస్ పాలనలో ధాన్యం కొనుగోళ్లు లేక రైతన్నలు నిత్యం ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. జాగో తెలంగాణ జాగో అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అమిత్ షాకు వ్యతిరేకంగా పిసిసి ర్యాలీ

- **ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన**
- **అమిత్‌షాను తొలగించాలని పిసిసి డిమాండ్**



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 24:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ కాంగ్రెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముఖ్యనేతలు కొప్పుల రాజు, అనిల్‌కుమార్, వీహెచ్, రోహిన్‌రెడ్డితో పాటు పెద్ద ఎత్తున కార్యక్రతలు పాల్గొన్నారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు కాంగ్రెస్ నేతలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలు నిరసన చేపట్టారు. అలాగే భువనగిరిలో ఎంపి చమల కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు నిరసన చేపట్టారు. ఖమ్మంలో భట్టి విక్రమార్కచ తుమ్మలలు నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశ ప్రజల గుండెల్లో గాయమైందని.. తమకు దైవ సమానమైన అంబేద్కర్ గురించి అమిత్ షా చులకనగా మాట్లాడారని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ... రాజ్యాంగంపై నమ్మకమున్న ప్రతి పౌరునికి అమిత్ షా మాటలు బాధ పెట్టాయన్నారు. అమిత్ షాను సపోర్ట్ చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైఖరి కూడా ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రపతి తలుపు కూడా తడతామన్నారు. అమిత్ షా మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తున్నామని టీపీసీసీ చీఫ్ అన్నారు. రాజ్యాంగాన్ని కించపరిచే లాగా అమిత్ షా మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని తీసేసి మనుస్మృతి అమలులోకి తేవాలని బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. కలెక్టర్ ద్వారా రాష్ట్రపతికి మెమొరాండం ఇచ్చామన్నారు. అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని టీపీసీచీఫ్ మహేష్ గౌడ్ వెల్లడించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీకి అంబేద్కర్‌పై ఎంత ద్వేషం ఉందో బయటపడిందని ఏఐసీసీ నేత కొప్పుల రాజు అన్నారు. దేశ ప్రజలకు వచ్చిన అన్ని హక్కులు అంబేద్కర్ వల్లే వచ్చాయన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండిస్తోందన్నారు. అమిత్ షాను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కొప్పుల రాజు డిమాండ్ చేశారు.

## అసెంబ్లీలో సమస్యలే లేనట్లు..పుష్పపై చర్చా?

- **రేవంత్ తీరుపై మండిపడ్డ ఎంపి రఘునందన్**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉడత బెదిరింపులకు సినిమా ఇండ్రస్టీనే కాదు.. ఏ ఇండ్రస్టీ కూడా భయపడదని బీజేపీ ఎంపీ రఘు నందన్ రావు అన్నారు. నటుడు అల్లు అర్జున్ విషయంలో అత్యుత్సాహం తప్పితే ఏం లేదని చెప్పారు. అల్లు అర్జున్‌కు సంధ్య థియేటర్ దగ్గరకు అనుమతి లేనప్పుడు ప్రివెంటివ్ అరెస్ట్ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉందని... బాధితులకు ఏం అనుకుంటే అది చేయొచ్చని అన్నారు. కానీ అసలు సమస్యను పక్కన పెట్టి రాజకీయం మొదలు పెట్టారని మండిపడ్డారు. అసెంబ్లీలో చర్చించే అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి అవగాహన లేకపోతే .. అసెంబ్లీలో చర్చించే అంశాల గురించి తాము చెబుతామని అన్నారు.రాజకీయ నాయకులు ఆందోళనకు పిలుపునిచ్చినప్పుడు ముందస్తు హౌస్ అరెస్టలు చేస్తారని.. మరి అల్లు అర్జున్ అంశంలో పోలీసులు ఎందుకు హౌస్ అరెస్ట్ చేయకుండా వదిలేశారని రఘు నందన్ రావు నిలదీశారు. అల్లు అర్జున్ సమస్య ప్రస్తుతం కోర్టులో ఉందని.. దీనిపై ఎవరు ఎలాంటి కామెంట్ చేయలేరని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సీపీ , పోలీస్ శాఖ అల్లు అర్జున్ హౌస్ అరెస్ట విషయంలో సమాధానం చెప్పాలని అన్నారు. సచివాలయానికి 100 అడుగుల దూరంలో ఉన్న అంబేద్కర్ జయంతి , వర్ధంతిలకు దండ వేసే తీరిక రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. దేశంలో అతి పెద్ద విగ్రహం ఉందని. ఈ విగ్రహం ఎవరైనా పెట్టొచ్చు కానీ దాని విషయంలో రేవంత్‌రెడ్డి తీరు సరిగా లేదని చెప్పారు. అంబేద్కర్ విషయంలో రేవంత్ అనుసరిస్తున్న తీరును కాంగ్రెస్ నేతలు ఎందుకు నిలదీయరని అన్నారు. వివేక్ , వీహెచ్ లాంటి నేతలు ఎందుకు ఈ విషయంపై మౌనంగా ఉంటున్నారని ఎంపీ రఘు నందన్ రావు ప్రశ్నించారు.

## శ్యామ్ బెనగల్ మృతికి కేసీఆర్ సంతాపం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్24:** భారతీయ సినిమా దర్శక దిగ్గజం, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత పద్మ భూషణ్ శ్యామ్ బెనగల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. విస్మరించబడిన మనుషుల సామాజిక నేపథ్యాలకు సినిమా రంగంలో సమాంతర స్థానం కల్పించి, సామాన్యుల జీవన ఇతివృత్తాలకు వెండితెర గౌరవం కల్పించిన గొప్ప దర్శకుడని, భరత మాత కన్న తెలంగాణ ముద్దు బిడ్డ శ్యామ్ బెనగల్ (బెనగల్ల శ్యామ్ సుందర్ రావు) అని కొనియాడారు. ఇటు తెలంగాణ జీవన నేపథ్యాన్ని, అటు దేశీయ సామాజిక సంస్కృతిక వైవిధ్యాన్ని ఇరుసుగా చేసుకుని, ఆలోచింప చేసేవిధంగా దృశ్యమానం చేస్తూ, డాక్యుమెంటరీలు సినిమాల రూపంలో వారందించిన సేవలను ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. హైదరాబాద్ గడ్డ మీద పుట్టిన బిడ్డగా చలన చిత్ర రంగంలో తన కృషితో ప్రతిష్టాత్మక అవార్డులు సాధించి, భారతీయ సినిమాకు వన్నె తెచ్చిన శ్యామ్ బెనెగల్ తెలంగాణకు గర్వకారణం అని అన్నారు. దర్శక దిగ్గజం శ్యామ్ బెనెగల్ సోమవారం కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా మూత్రపిండాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న 90 సంవత్సరాల శ్యామ్ బెనెగల్ సోమవారం సాయంత్రం ముంబైలోని వోడ్‌హార్డ్ దవాఖానలో తుది శ్వాస విడిచినట్టు ఆయన కుమార్తె పియా బెనెగల్ ధ్రువీకరించారు. ఆయనకు భార్య నీనా బెనెగల్, కుమార్తె ఉన్నారు. అంకుర్, భూమిక, జునూన్, కలియుగ్, ఆరోహన్, త్రికాల్, సుస్మాన్, అంతర్‌నాద్, మండి, మంథన్ తదితర అనేక అవార్డు చిత్రాలకు శ్యామ్ బెనెగల్ దర్శకత్వం వహించారు. 1978లో వాణిశ్రీ, అనంతనాగ్‌లతో ఆయన తీసిన ఏకైక తెలుగు చిత్రం అనుగ్రహం 1979 బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు నోచుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. డిసెంబర్ 14న ఆయన మిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి తన 90వ పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నారు. 1976లో పద్మశ్రీ అవార్డు, 1991లో పద్మ భూషణ్ అవార్డుతో భారత ప్రభుత్వం ఆయనను గౌరవించింది. ఆయన దర్శకత్వం వహించిన విజయవంతమైన చిత్రాలలో మంథన్, జుబేదా, సర్దారీ బేగం కూడా ఉన్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ రచించిన డిస్కవరీ ఆఫ్ ఇండియా ఆధారంగా దూరదర్శన్ కోసం ఆయన రూపొందించిన భారత్ ఏక్ ఖోజ్ డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

## మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

● ప్రముఖ రియల్టర్ రాజేందర్



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24: మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం అని ప్రముఖ రియల్టర్ రాజేందర్ అన్నారు.మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం మంగళవారం తొర్రూర్ పట్టణ లో జయశంకర్ సర్కిల్ లో కొనసాగింది.డి తిరుపతి, ఎ అక్షిత్ ల పుట్టిన రోజు, గోరోజు రాంపండు రమ్యల పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో మంగళవారం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ రియల్టర్ రాజేందర్ పాల్గొని అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతీ ఒక్కరికూ వారి వారి పుట్టిన రోజు, వివాహాది శుభకార్యాలు సందర్భంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.

## గొనెల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్



తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 24: మంగళవారం రోజు డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా,,రాంచందర్ నాయక్ దంతాలపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొనెల రాములు అనారోగ్య కారణంగా మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుమారుడు యువజన కాంగ్రెస్ నాయకుడు గొనెల అనిల్ ను ధైర్యంగా ఉండాలి అని కుటుంబానికి అండగా ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్, చైర్మన్ సంపేట రాము, జిల్లా నాయకులు సాధు లింగారెడ్డి , నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కొడుపుగంటి హరికృష్ణ,మండల నాయకులు తండా రాములు, పొన్నోటి బాలాజీ,నెమ్మది యాకయ్య,గిర్వాణి, జానీపాషా, మోహన్,యూత్ మండల అధ్యక్షులు సంపేట సురేష్,దర్శనాల సాయి,మిడతపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ సంబురాలు

తొలి అక్షరం/గణపురం: మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో మంగళవారం ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. సి.ఎస్.ఐ హోలీ మాన్యువల్ చర్చ్ విశ్వాసకులు, యేసు క్రీస్తు ఆరాధకులు విద్యార్థిని, విద్యార్థుల చేత పాటలు, నృత్యాలు చేయించి ప్రీ ప్రైమరీ చిన్నారులు శాంతా క్లాజ్ , మేరీ మాత వేషధారణలతో వివిధ ప్రదర్శనలు నిర్వహించి, కోలాహలం చేస్తూ ఆద్యంతం అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... కుల, మత, ప్రాంత, జాతీయతకు క్రీస్తు జన్మదినం ఒక ప్రతీక అని ప్రపంచ దేశాలు ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ క్రిస్మస్ అని తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, యేసు ప్రభు విశ్వాసకులు కావ్య,శ్రీవిద్య ,ఝాన్సీ,సామ్ స్పర్జియన్ తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమాజానికి అందించిన కృషి ప్రతి కొత్త తరానికి స్ఫూర్తిదాయకం

● పెన్షనర్లు యువతకు ఆదర్శం ● పెన్షనర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24: సమాజానికి అందించిన కృషి ప్రతి కొత్త తరానికి స్ఫూర్తిదాయకం అని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.తొర్రూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్లో ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..పెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, వారి సేవలకు గౌరవంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పెన్షనర్లు తమ జీవితంలో అత్యంత కీలకమైన సమయాన్ని సమాజానికి, ప్రభుత్వ సేవలకు అంకితమిచ్చారని, వారి కృషి ఫలితంగా ఈ రోజు మన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు..తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వృద్ధుల సంక్షేమానికి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. ఆసరా పెన్షన్ పథకం వంటి పథకాలు వృద్ధులకు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయని, రాష్ట్రంలోని ప్రతి వృద్ధుడు ఆర్థికంగా స్వావలంబి జీవితాన్ని గడపాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.. పెన్షనర్లు యువతకు ఆదర్శం పెన్షనర్ల జీవిత అనుభవాలు, పెన్షనర్లకు ప్రభుత్వ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని వివరించారు.వైద్య సేవలు వృద్ధులకు వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. కుటుంబ విలువలు పెన్షనర్లను గౌరవించడం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అని, వారు తమ జీవితాంతం అందించిన సేవలకు అందరూ కృతజ్ఞతగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మరియు పార్టీ శ్రేణులు, పెన్షనర్లు, తదితరులు, పాల్గొన్నారు..

# తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుంది

● సీఎం సహాయనిది చెక్కులను 46 మంది బాధితులకు పంపిణీ ● పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24: తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూర్ పెద్దవంగర తొర్రూర్ పట్టణానికి వివిధ గ్రామాలకు సంబందించిన 46 మంది బాధితులకు మంజూరైన 15,13,000 రూ సీఎం సహాయనిది చెక్కులను బాధితులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు..ఈనిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు..ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. చివరిగా, ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు

## ఆశాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిఐటియు

● సిఐటియులోకి భారీగా చేరిన ఆశా వర్కర్లు

● ఫిక్స్డ్ వేతనం, పని భద్రత కోసం డిసెంబర్ 28న బస్సు జాత జయప్రదం చేయండి

● ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపు



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24: ఫిక్స్డ్ వేతనం, పని భద్రత కోసం డిసెంబర్ 28న బస్సు జాత జయప్రదం చేయండి అన్ని ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూర్ పిహెచ్సి నుండి ఆశా వర్కర్లు సిఐటియు లో చేరారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ. ఆశాల కోసం సిఐటియు నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆశాలు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సామాజిక భద్రత కల్పిస్తూ రిటైర్ అయిన ఆశాలకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆద్వర్యంలో ఆశా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాత మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 28వ తారీఖున చేరుకుంటుందని, ఆశాలందరు అధిక సంఖ్యలో జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, పెద్ద వంగర మండల కార్యదర్శి రాపోలు వీరన్న, ఆశా నాయకురాళ్లు రేణుక, అరుణ, శోభ, సంధ్య, సునిత, సమ్మక్క, శ్రీలత, ఉపేంద్ర, ఇంద్ర, సంధ్య, శ్రీలత, స్వరూప, నాగేశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




తొలి అక్షరం/చెన్నారావుపేట డిసెంబర్ 24: జల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ స్కూల్ లో 1999 నుండి2000 చదువుకున్న విద్యార్థులు కలిసి చిన్ననాటి మిత్రుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ చదువుకున్న రోజుల్లో జరిగినటువంటి గుర్తులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ వీరయ్య చౌదరి నిరంజన్ కుమార్ పరమేశ్వర్ సోమేశ్వర్ ధన్సింగ్ నరసింహారెడ్డి రెడ్డి సంజీవ్ కుమార్ విద్యార్థులు జ్ఞానేశ్వర్ వెంకటేశ్వర్లు యాకయ్య రవికుమార్ రామకృష్ణ రాజేందర్ సతీష్ మల్లేశం స్వామి రాజ్ కుమార్ శ్రీను స్వామి రజాక్ వెంకన్న గణేష్ మహేందర్ రవీందర్ మమత సుజాత నవత భద్రమ్మ యాకలక్ష్మి రజిత అనిత శ్రీలత తదితరుల పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

● తొర్రూర్ సిద్ధార్థ హై స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

● కరస్పాండంట్ ముత్తినేని జయప్రకాష్




తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24: తొర్రూర్ సిద్ధార్థ హై స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలను మంగళవారం నిర్వహించారు.స్కూల్ కరస్పాండంట్ ముత్తినేని జయప్రకాష్ మాట్లాడుతూ.మన దేశం లో అన్ని మతాలు ఉంటాయని సమైక్యతను చాటుతూ క్రిస్మస్ కు ప్రతిబింబమైన క్రైస్తవ సోదరుల పవిత్రమైన పండుగ క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు.పాఠశాల ఆవరణలో క్రిస్మస్ ట్రీని ప్రకాశించే నక్షత్రాన్ని కలర్ ఫుల్ గా కృత్తిమంగా తయారు చేసి ప్రదర్శించగా వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులంతా కేరింతలతో సంబరాలు జరుపుకున్నారు పౌష్టికాహా రంలో భాగమైన బాదం క్రిస్మస్ ఎండుద్రాక్ష లాంటి వస్తువులు పదార్థాలతో తయారుచేసిన కేకును కట్ చేసి క్రిస్మస్ పండుగ కేక్ యొక్క ప్రత్యేకతను చాటమన్నారు.పాఠశాల కు చెందిన ఒక విద్యార్థి శాంటో క్రాజా గా గ్రీన్ వేషధారణలో వచ్చి పిల్లలకు చాక్లెట్స్ స్వీట్స్ బహుమతులుగా ఇవ్వడం ఎంతో అలరించింది. విద్యార్థులు కొందరు శాంతా మాస్కులతో కనువిందు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలి..

● క్రిస్మస్ వేడుకలలో ప్రేమ విందు కార్యక్రమములో ముఖ్యఅతిథి పాల్గొన్న డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్



తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 24: దంతాలపల్లి మండల కేంద్రంలోని మంగళవారం రోజు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలలో పాల్గొని సమాజరుగ్మతలను పారద్రోలడానికి ఏసుప్రభు చేసిన కృషికి గుర్తుగా ఆయనను స్మరించుకుంటూ క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటారని సంఘ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ వేడకులను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ ,న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు,మతాలను గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ పండగను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. మానవాళి ఏసు క్రీస్తు బోధనలను పాటించి ప్రశాంత జీవనం సాగించాలని కోరారు.సమాజంలో చెడును నిర్మూలించే విధంగా తమ వంతుగా ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారుప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు.డోర్నకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసే శక్తి ఆ ప్రభువు అందించేలా ప్రార్థించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వైస్ చైర్మన్ గుగులోత్ భట్టు నాయక్, చైర్మన్ సంపేట రాము, జిల్లా నాయకులు సాధు లింగారెడ్డి ,డైరెక్టర్ కొమ్ము వాసు, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు కొడుపుగంటి హరికృష్ణ,మండల నాయకులు తండా రాములు, పొన్నోటి బాలాజీ,కొమ్మినేని రవీందర్,నవీన్ రెడ్డి,నెమ్మది యాకయ్య,కొత్త కొమురెల్లి,గిర్వాణి, శంకర్, మోహన్,యూత్ మండల అధ్యక్షులు సంపేట సురేష్,గ్రామ పార్టీల అధ్యక్షులు మహేందర్ రెడ్డి,లింగమూర్తి,మల్లం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి

● భారీ ఎత్తున నిరసన సెగలు ● కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి ● నియోజకవర్గ అధ్యక్షుడు బుర్రి సాగర్



**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 24:** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యల పై క్షమాపణ చెప్పాలని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్,జి మాయావతి పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ సూచన ఆదేశానుసారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున నిరసన సెగలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై శాంతియుత నిరసనగా ర్యాలీ నిర్వహించి ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టరేట్ కు వినతి పత్రం అందజేయడంతో పాటు అమిత్ షా డౌన్డౌన్,వెంటనే రాజీనామా చేయాలి,క్షమాపణ చెప్పాలి, బిజెపి అమీషాను బర్తరఫ్ చేయాలి,అని కేంద్రమంత్రి అమీషాపై బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించి కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సంపేట బీఎస్పీ శ్రేణులు శ్రీకాంత్ తనుగుల రామచంద్రు నర్సంపేట మండల అధ్యక్షులు మారపల్లి రాజు తనువుల గణేష్ గొర్రె రామస్వామి జిలకల జాషువా ముదిరాజ్ అశోక్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు

● క్రిస్మస్ పండుగ విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరచిన ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా ● సాంత క్లజ్‌తో పాటు వివిధ రకాల వేషధారణలో విద్యార్థినీ విద్యార్థులు





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్24:** స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీ నందు నేడు క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఎంతో చక్కగా ఆనందంగా క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి రఫత్ సుల్తాన మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు తెలియపరచారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చిన్నారులు సాంతా క్లజ్ మరియు వివిధ వేషధారణలతో పాఠశాల ఆవరణ మొత్తం క్రిస్మస్ వేడుకలతో సందడిగా కనిపించింది. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు మరియు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన శివ ఎస్పి , అభిలాష్



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్24:** తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపకుడు, పది సంవత్సరాలు సుపరిపాలన అందించి ముఖ్యమంత్రిగా పరిపాలించిన కేసీఆర్ కూతురు, ప్రస్తుత ఎమ్మెల్సీ కవితను షాద్ నగర్ పట్టణానికి చెందిన శివ మరియు అభిలాష్ లు ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన కవిత షాద్ నగర్ పట్టణానికి సంబంధించిన విషయాలు, పార్టీకి సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. ఈరోజు కవితక్క స్వగృహంలో ఆమెను కలుసుకున్నందుకు, ఆమెతో విషయాలు చర్చించినందుకు చాలా సంతోషంగా ఉందని, పార్టీ పట్ల ఆమెకున్న విధేయత, రాజకీయాలపై ఆమెకున్న నిబద్ధత, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి విషయంపై ఆమెకున్న అవగాహన, ఆమెను ఒక గొప్ప రాజకీయ నాయకురాలిగా చేసిందంటూ శివ అభిలాష్ లు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో మూతపడిన విద్యా వనరుల కేంద్రం





**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో గత 19 రోజులుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 9 విభాగాలకు చెందిన ఉద్యోగులు సమ్మె నిర్వహిస్తున్న సందర్భంగా నెక్కొండ మండలంలోని విద్యావనరుల కేంద్రము మరియు కస్తూరిబా పాఠశాలలు మూతపడ్డాయి. కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులు 19 రోజులుగా విద్యకు దూరమవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం మండల కమిటీ అధ్యక్షులు ముడుసు రమేష్ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయిలో ప్రధాన పాత్ర వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గత 19 రోజులుగా సమ్మెలో కొనసాగుతున్న సందర్భంగా విద్యా వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు కుంటు పడ్డాయని, తెలియజేశారు. వీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉద్యోగుల శ్రమదోపిడిని గత ప్రభుత్వాలు అనుసరించడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని చెబుతూ కాంట్రాక్టు ఉద్యోగుల శ్రమను దోచుకుంటదని వారికి ఇచ్చిన హామీలను మర్చిపోయారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్, స్టాప్ మరియు సిబ్బంది మరియు విద్యా వనరుల కేంద్రం స్టాఫ్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ ,కంప్యూటర్ ఆపరేటర్ ,మెసెంజర్ ,కాంప్లెక్స్ లెవెల్ లో సిఆర్పిలు, స్కూల్ స్థాయిలో పిటిఐలు 'పాల్గొనడం జరిగింది. మండల నాయకులు పసుల కార్తిక్, జ్యోతి, శ్రీనివాసుచారి,అంజయ్య , మహేశ్వర్, రమేష్, లక్ష్మీ వసంత,సుమలత, దేవేందర్ లు పాల్గొన్నారు.

# నర్సంపేటలోనీ 19వ వార్డులో నూతన కరెంటు స్తంభాల ఏర్పాటు

● నర్సంపేట అభివృద్ధికి ఎమ్మెల్యే దొంతియే అండ
● పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 24:** నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డు పరిధిలో మంగళవారం నూతన కరెంటు స్తంభాల ఏర్పాటు కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నిర్వహించడం జరిగింది.ఈ వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న అనేక సౌకర్యాలను స్థానిక ఎమ్మెల్యే ఆశీర్వాదాలతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాట రఘు, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి,వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసర రాజీవ్,మహాదేవుని రాజ్ వీర్,గుడికందుల సదానందం, కొలువుల నాని,కొలువుల స్వామి, అందె రంజిత్,గణపతి,వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# మాంటిసోరి హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..

● ముఖ్యఅతిథిగా చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 24:** నర్సంపేటలో స్థానిక మాంటిసోరి పాఠశాలలో ముందస్తు క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీస్తు జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు కుంభం రాజ పాపిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు యేసు ప్రభు అంటేనే ప్రేమ, త్యాగం, శాంతి, సహనం, క్షమించే గుణం,అనేటువంటి సూత్రాలను నమ్మి ఆచరించి చూపించిన టువంటి వ్యక్తి అని అటువంటి గొప్ప మహానీయు డు ప్రభువైన ఏసుక్రీస్తు ముందస్తు జన్మదిన వేడుకలను మా పాఠశాలలో జరపడం ఆనందంగా ఉందని తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనిపలు కేకును కట్ చేసి విద్యార్థులందరికీ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించడం తో పాటు ఆట పాటలతో పిల్లలు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయని ఉపాధ్యాయు ల బృందం,రమేష్, సామ్యూల్,సారంగం,సుధాకర్,ప్రవీణ్.కుమార్,శ్రీనివాస్,మాధవి,సుస్మిత,మమత,విజయేందర్,జయం తి, మౌనిక,రజిత,కల్పన,తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ మలిక్ మెమోరియల్ స్కూల్" అన్యువల్ స్పోర్ట్స్ డే కార్యక్రమాలు






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్24:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని ప్యారడైస్ కాలనీ లోని "అబ్దుల్ మలిక్ మెమోరియల్ స్కూల్" ఆవరణలో పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో "స్కూల్ అన్యువల్ స్పోర్ట్స్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు వివిధ రకాల ఆటోల పోటీల కార్యమాలను నిర్వహించారు అనంతరం పేరెంట్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అబ్దుల్ మలిక్ మెమోరియల్ స్కూల్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం, స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ.. క్రీడలు ఆరోగ్యంగా మరియు ఫిట్‌గా ఉండటానికి ఒక మార్గంగా పరిగణించబడుతా యని కానీ అది అంతకు మించినది నేడు విద్యార్థుల మొత్తం ఎదుగుదలకు మరియు అభివృద్ధికి క్రీడలు చాలా అవసరమని వివిధ క్రీడలు ఆడటం వలన నాయకత్వం, క్రమశిక్షణ జవాబుదారీతనం, సహనం మరియు ఆత్మవిశ్వాసం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పించడంలో వారికి సహాయపడుతుందని, అదేవిదంగా జీవిత సవాళ్లను ఎదుర్కొనేందుకు వారిని సిద్ధం చేస్తుందని అన్నారు విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాలను సాధించడానికి వారి శారీరక, మానసిక సామర్థ్యాలపై పని చేసే అవకాశాన్ని పొందుతారన్నారు అదనంగా, విద్యార్థి యొక్క అభ్యాసం ప్రాథమిక స్థాయి నుండి ప్రారంభమవుతుంది మరియు క్రీడలు విద్యార్థులకు చిన్న వయస్సు నుండే బలమైన మానసిక మరియు శారీరక పునాదిని అభివృద్ధి చేయడంలో సహాయపడతాయి అని అన్నారు విద్యార్థులకు చదువు తో పాటు ఆధ్యాత్మిక బోధన చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో మెమోరియల్ స్కూల్ విదర్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయునులు విద్యార్థుల తల్లిదండ్రులు కాలనీవాసులుపాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం, రైస్ ఇండస్ట్రీ ఆకస్మిక తనిఖీ



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ నరసింహా రైస్ ఇండస్ట్రీని పౌర సరఫరాల అధికారి శ్రీనాధ్, తహశీల్దార్ సత్యనారాయణ స్వామి తో కలిసి జిల్లా అదునపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మిల్లర్లను ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలు పెండింగ్ ఉంచకుండా రోజువారీ ఎప్పటికపుడు పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో పారదర్శకత కోసం ట్యాబ్ ఎంట్రీలను ప్రతిరోజు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాక్ చిట్స్ ప్రక్రియ పూర్తి చేయాలని, మిల్లర్లు ట్రాక్ చిట్స్ ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రైతుల సమస్యలు పరిష్కారానికి అలాగే దాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయుట నాణ్యత తదితర అంశాలపై అధికారులు సమన్వయంతో రైతులకు సత్వర పరిష్కారాలు అందించడానికి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారుల సమన్వయంతో వేగవంతమైన చర్యలు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లింగ్ ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించి, నమోదుల్లో ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు.



# వేములవాడ రాజన్న సేవలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలి అక్షరం/నర్సంపేట డిసెంబర్ 24:** తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ని మంగళ వారం నాడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహిం చారు, ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికగా,ఎమ్మెల్యే స్వామి వారికి కోడె కట్టి ముక్కులు చెల్లించు కున్నారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యేకి వారి కుటుంబ సభ్యు లకు వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందజేశారు.

# ప్రొబెల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ కృష్ణ, కరెస్పాండెడ్ శివ శంకర్, డైరెక్టర్లు ఎల్ యాదగిరి, జగన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ నుంచి క్యాష్ రికార్డు అందుకున్న ఎస్సై



**తొలి అక్షరం/గణపురం:** గంజాయి అక్రమ రవాణా కేసులో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు గణపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రేఖ అశోక్ మంగళవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతులమీదుగా క్యాష్ రివార్డును అందుకున్నారు. రెండు రోజుల క్రితం గణపురం మండలం రవీ నగర్ మీదుగా గంజాయిని రవాణ చేస్తున్న నలుగురు నిందితులను పట్టుకొని వారి నుంచి 160 కిలోల గంజాయిని స్వాధీనపరుచుకొని వారికి శిక్ష పడేవిధంగా కోర్టుకు ఆధారాలు సమర్పించినందుకు గాను ఎస్ఐ ఈ రివార్డును అందుకున్నారు. రివార్డ్ అందుకున్న ఎస్ఐని జిల్లా ఎస్పీ అభినందించారు.

# బస్సు సర్వీసును పునరుద్ధరించాలని డిఎంకు విజ్ఞప్తి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24:** పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం తొర్రూర్ మే డిపో మేనేజర్ ని కలిసిన సందర్భం ఏమనగా గత 15 సంవత్సరాలుగా తొర్రూర్ బస్టాండ్ నుండి బోరబండకు నైట్ హల్ట్ బస్సు సర్వీసు ఉండేది , ప్రస్తుతం ఇప్పుడు ఆ బస్సును కొనసాగించకపోవడం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.ప్రయాణికుల ఇబ్బంది దృష్ట్యా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం ఉన్నటువంటి నైట్ హల్ట్ బోరబండ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామపార్టీ అధ్యక్షుల సమక్షంలో డిపో మేనేజర్ పద్మావతి ని మరియు ట్రాఫిక్ సూపరిండెంటూ రజిత రెడ్డి నీ రిక్వెస్ట్ చేయడం జరిగింది.మా యొక్క రిక్వెస్ట్ ను మేడం లు సానుకూలంగా స్పందించి సర్వీసు కొనసాగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.మేడంకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి , ప్రతి కంఠం దేవేందర్ రాజు , వెంకట్ రెడ్డి, రమేష్ లు పాల్గొన్నారు.



# అమిత్ షా వాక్యాలపై బిఎస్పి దేశవ్యాప్త నిరసనకు బిఎస్పి అధినేత్రి మాయావతి పిలుపు

- బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ
- అమీషాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేసి దేశద్రోహం కేసు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రం శేఖర్ డిమాండ్
- రాష్ట్రపతికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా బిఎస్పి పార్టీ వినతి పత్రం





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్24:** పార్లమెంటు సాక్షిగా భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యసభలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా హేళన చేస్తూ మాట్లాడిన తీరుపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి కుమారి మాయావతి దేశవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీని బడంగ్ పేటలో చేపట్టడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ మరియు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్ రాష్ట్ర కార్యదర్శి గార జగన్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ ఇబ్రం శేఖర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షాను భర్తరఫ్ చేసి ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, అంబేద్కర్ గురించి వ్యాఖ్యానించడం అమిత్ షా స్థాయి కాదని విమర్శించారు, అంబేద్కర్ త్యాగం వల్ల పోరాటం వల్ల లబ్ధి పొందిన ఉద్యోగులు నాయకులు అంబేద్కర్ గురించి హేళన చేస్తూ ఖండించకపోవడం చాలా శోచనీయమైన విషయమని, అంబేద్కర్ ను ఒప్పుకొని బిజెపి పార్టీ, రాజ్యాంగాన్ని అమలు చేయడం ఒప్పుకోదని, రాజ్యాంగ వ్యతిరేక పార్టీ అయినా బిజెపిని దేశవ్యాప్తంగా బొంద పెట్టవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ దొడ్డి శ్రీనివాస్ మరియు జిల్లా అధ్యక్షులు పల్నాటి రాములు ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బీఎస్పీ పార్టీ రాష్ట్రపతికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నితిన్ కిషోర్, ఎల్బీనగర్ అసెంబ్లీ అధ్యక్షులు సంపత్, రాజేంద్రనగర్ అసెంబ్లీ అధ్యక్షులు యాదన్న, చేవెళ్ల అసెంబ్లీ అధ్యక్షులు టపా కృష్ణ, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు కేతావత్ బహుగుణ, షాద్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, కార్యదర్శి ఎర్ర రాధాకృష్ణ, ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నీరటి రాజు, రాజేంద్రనగర్ జనరల్ సెక్రెటరీ యాప చెట్టు యాదగిరి, సీనియర్ నాయకులు వెలిజర్ల గ్రామ బీఎస్పీ వార్డ్ మెంబర్ మర్రి శివకుమార్, కమదనం సెక్టార్ నాయకులు మొగిలిగిద్ద జయప్రకాష్, యువజన విభాగం నాయకులు కొండేటి శరత్, జిల్లా మహిళా నాయకురాలు కంబాలపల్లి శాంత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభు దీవెనలతో ఎమ్మెల్యే నైన...

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్..
- ప్రేమ పూర్వక వాతావరణంలో క్రిస్మస్ వేడుకలు..
- క్రైస్తవులకు అండగా నేనున్నాను.. ఎమ్మెల్యే భరోసా..







**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 24:** ప్రభువు ఆ చల్లని దీవెనలతోనే నేను ఎమ్మెల్యే గెలిచి ప్రజాక్షేత్రంలో ప్రజాసేవలో నిలుచున్నానని ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్ అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గం నెల్లికుదురు మండల కేంద్రంలోని ఇంటీరియల్ బాప్టిస్ట్ చర్చిలో మంగళ వారం అధికారికంగా నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకలలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అందరికి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదం,ఆప్రభు దీవెనలతోనే ఎమ్మెల్యేగా మీ ముందు ఉన్నానని హిందూ మత సాంప్రదాయాలు పరిపాలిస్తున్నటు వంటి ముస్లిం సోదరులు క్రైస్తవులు అందరూ సమానమే ఎవరికి నచ్చిన సంప్రదాయాలు వారు పాటించా లన్నారు.ఎటువంటి సమస్యలను వచ్చిన నా దృష్టికి తీసుకొని రండి మీకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఎవరి ఇబ్బందులు పెట్టిన కూడా నన్ను సంప్రదించండి మీకు ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యతనుతీసుకుంటా అన్ని హామీఇచ్చారు. క్రిస్టియన్లు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక సంఘ సేవకులు అబ్రహం(మహేందర్) సమస్యలతో కూడిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సానుకూ లంగాస్పందించారు.మీఅందరి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. దేశంలో క్రిస్టియన్లపై బీజేపీ ప్రభుత్వం దాడులకు పాల్పడుతుందని ఆరోపించారు. శాంతియుతంగా ఉండే క్రిస్టియన్ల దాడులు చేస్తున్నారని,ఎక్కడా ఇలాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు.దేశంలో ఒక్కరికి స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు.కేంద్ర హెూమ్ మంత్రి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ని అవమానించడం సిగ్గుచేటని వెల్లడించారు. మన జీవితాలను నాశనం చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, క్రిస్టియన్ సోదర సోదరిమనులకు మరోసారి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దార్ కోడి చింతల రాజు ఎంపీడీవో బాలరాజు జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు గూగులోత్ బాలాజీ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,వైస్ ఎంపీపీ వెంకటేష్, మండల యూత్ అధ్యక్షులు మద్ది రాజేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ ఏఎంసి డైరక్టర్ భాస్కర్ నాయక్, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మోజస్ పాల్, ప్రధాన కార్యదర్శి జి. అబ్రామ్, కోశాధికారి విజయపాల్ సీనియర్ పాస్టర్లు ఆర్ రాజేంద్ర కుమార్ జోసెఫ్ రెడ్డి సత్యం లాలు ఏలియా రాజు , గ్రామ నాయకులు, అధికారులు క్రిస్టియన్స్ సోదరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్య సభ సాక్షిగా క్షమాపణలు చెప్పాలి..!!






- అమిత్ షా భర్తరఫ్ చేయాలి.
- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత..
- బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్...

**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 24:** అమిత్ షా భారత ప్రజలకు రాజ్య సభ సాక్షిగా క్షమాపణలు చెప్పాలని బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజు డిమాండ్ చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ను అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి , కేంద్ర మంత్రి పదవి నుండి కేంద్ర ప్రభుత్వం భర్తరఫ్ చేయాలని,బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతిఆదేశాల మేరకు నేడు జాతీయ స్థాయిలో అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో బిఎస్పీ జిల్లా యూనిట్ ఆద్వర్యం లో జిల్లా అధ్యక్షుల ఇస్సంపెల్లి ఉపేందర్ అధ్యక్షతన కోర్టు ముందున్న డాక్టర్ అంబెద్కర్ విగ్రహం ముందు నల్ల రిబ్బన్లు తలకు కట్టుకుని ఫ్లకార్డులు,రాజ్యంగా నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటాలు చేత బట్టుకుని నిరసన తెలియ జేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ల పై ర్యాలీ గావెళ్లి సుమారు గంట సేపు నినాదాలతో ఒరేత్తించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమొరాండం ఇవ్వగాఈ సందర్భంగా దార్ల శివరాజ్ మాట్లాడుతు డాక్టర్ అంబెద్కర్ కృషి వల్ల నిర్మితమైన రాజ్యాంగం వల్ల అమిత్ షా పార్లమెంట్ కు ఎన్నికైన అమిత్ షా అదే పార్లమెంట్ సాక్షిగా ఈ నెల 17న అంబెద్కర్ అనే పేరు ఒక ఫ్యాషన్ అయ్యిందని ఏక వచనం తో మాట్లాడటం తన రాజ్యాంగను డాక్టర్ అంబెద్కర్ వ్యతిరేక ధోరణి బయట పడిందనిఓ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది ప్రజల బ్రతుకులు మార్చిన డాక్టర్ అంబెద్కర్ ను అవమాన పరిచిన అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆయన అన్నారు. జిల్లా ఇంన్చార్జి లు ఎల్ .విజయ్ కాంత్,దార ప్రసాద్ రావు లు మాట్లాడుతూ బిఎస్పీ అధ్యక్షులు జే పీ నడ్డా, ప్రధాని మోడీ ఈ విషయంలో వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలోజిల్లా ఇంన్చార్జిలు ఎల్ విజయ్ కాంత్, దార ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు తగరం నాగన్న, ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, అసెంబ్లి ఇంచార్జీ గుగులోత్ నరేష్ నాయక్, కోశాధికారి తప్పేట్ల చాణక్య,నాయకులు గులగట్టు హేమంత్, ఆరేపెల్లి రాంబాబు, మనోజ్,గుంతేటి శ్రీను,ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## సామాన్య వ్యక్తిగా షాపింగ్ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 24:** పాలకుర్తి మండల కేంద్రంలోని మంగళవారం రాజీవ్ చౌరస్తాలో ఎస్ ఎస్ కంగనాహల్ షాప్ లో సామాన్య వ్యక్తిగా షాపింగ్ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి .ఈ రోజుల్లో ఎమ్మెల్యే అయిన కాకున్న పెద్దపెద్ద షాపింగ్ మాల్లో షాపింగ్ చేస్తున్న రోజుల్లో సాదాసీదాగా వచ్చి పాలకుర్తి చౌరస్తాలో ఉన్న బ్యాంగిల్స్ స్టోర్లో గాజులు ఖరీదు చేశారు. దీన్ని ప్రజలంతా చూసి ఆశ్చర్యం గురైయ్యారు.

## రామాలయానికి మైక్ సెట్ కొరకు నగదు అందజేత



**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయానికి వర్ధన్నపేట లో టీచర్ గా విధులు నిర్వహిస్తున్న బొజ్జ మంజుల సురేందర్ దంపతులు మంగళవారం రామాలయానికి మైక్ సెట్ కొరకు 10వేల 116 రూపాయలను ఆలయ కమిటీకి అందజేశారు. అదేవిధంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్, కమిటీ సభ్యులు మాదాసు అర్జున్, బుర్ర రాజగోపాల్, బండారు శంకర్, మూల శ్రీనివాస్, బటిక స్వామి, మాదాసు మొగిలి,దయ్యాలభద్రయ్య భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ సన్మాన్ మార్చ్ ర్యాలీ..

**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 24 :** నిండు పార్లమెంటు సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్, హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అమిత్ షా తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, వెంటనే కేంద్ర హెూమ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.

## రేంటం స్మితను అభినందించిన ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్

**తొలి అక్షరం/వెల్గటూర్, డిసెంబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ కుమ్మర పల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయి బేస్ బాల్ జట్టుకు ఎంపికైన సందర్భంగా రెంటం స్మిత ను ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ మంగళవారం పాఠశాలలో అభినందించారు. జగిత్యాలలో రాష్ట్రస్థాయి బేస్బాల్ అసోసియేషన్ నిర్వహించిన డిసెంబర్7,8,9,తేదీలలో నిర్వహించిన సందర్భములో ప్రతిభ కనబరిచిన స్మిత ఈ నెల 25,26,27,తేదీలలో పంజాబ్ లో జరిగే జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలలో పాల్గొనేందుకు వెళుతున్నందుకు ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ పి.ఈ.టి అధ్యాపక బృందం మరియు జగిత్యాల జిల్లా బేస్ భాల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి కార్యదర్శి కొప్పుల గంగాధర్ (శర్మ ) నాతో కలిసి అభినందించారు.



# రవీందర్ గౌడ్ మీ కృషి అమోఘం

- తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు నారమోని ప్రవీణ్ కుమార్






**తొలి అక్షరం/షాద్ నగర్,డిసెంబర్24:** ఇంతింతై నటుడింతై అన్నట్టు రియల్ ఎస్టేట్ రంగంలో అంచాలంచెలుగా ఎదుగుతూ ఒక సుస్థిర స్థానం సంపాదించి షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎదిగిన వైనం రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ) సొంతం. రియల్ ఎస్టేట్ రంగంలో తనవంతు సహాయసహకారాలు అందిస్తూ విశేషంగా కృషి చేస్తున్న రవీందర్ గౌడ్ గురించి ఎంత చెప్పిన తక్కువే. అందరిని కలుపుకుపోయే మనస్తత్వం కొత్తగా రియల్ ఎస్టేట్ రంగంలో అడుగుపెట్టే యువతకు దిశ నిర్దేశం చేస్తూ వారిని ఉత్తేజ పరుస్తూ ముందుకు సాగె ఆస్తిత్వం ఆయన సొంతం.షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన కృషి అభినందనీయం.రాష్టంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలు, కష్టాలు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ద్రుష్టి కి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్న వైనం అభినందనీయం.ఈ సందర్బంగా ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో చేసిన విశేష కృషి ని గుర్తించి ఈ రోజు హైదరాబాద్ లో తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యర్యంలో తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు నారమోని ప్రవీణ్ కుమార్ చేతులమీదుగా అతనికి ఉత్తమ సేవా పురస్కారం -2024 ప్రదానం చేశారు.ఈ సందర్బంగా అతను రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కొరకు చేసిన కృషి, సేవలను కొనియాడారు.ఈ సందర్బంగా తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నూతన క్యాలెండరు ఆవిష్కరణ ప్రొఫెసర్ కోదండరాం చేతులమీదుగా చేశారు.ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి....

- హుస్నాబాద్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి ఉత్సాహంగా గడిపిన మంత్రి
- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- జీవితంలో లక్ష్య చేదనలో ఎలా ముందుకు వెళ్ళాలి అని కథలు ,స్టోరీస్ చెప్పి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపిన మంత్రి
- పాటలు పాడి ,స్టోరీస్ చెప్పిన విద్యార్థినులను సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్










**తొలి అక్షరం/హుస్నాబాద్:** హుస్నాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్లాదంగా గడిపారు. పాటలు పాడుతూ , కథలు చెప్పిన విద్యార్థినులను సత్కరించారు. విద్యార్థినులను అందరినీ ఒక్క దగ్గరకు చేర్చి వారిలో ప్రేరణ కల్పించేలా జీవితంలో లక్ష్య సాధనలో ఎలా విజయం సాధించాలని వారికి కథలు చెప్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు.అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. స్వయంగా విద్యార్థులతో కలిసి క్యూలైన్ లో నిల్చొని ఆహారం తీసుకున్నారు. వారితో కలిసి కింద కూర్చొని సామూహిక భోజనం చేశారు. వారికి తాము అండగా ఉన్నామని భరోసా కల్పించారు.ప్రజా ప్రభుత్వం దశాబ్ద కాలం తరువాత డైట్ చార్జీలు పెంచిందని భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఉదయం అల్పాహారం , ఎగ్స్, అరటిపండ్లు ,సాయంత్రం అందించే స్నాక్స్ చాలా బాగున్నాయని పేర్కొన్నారు. స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రెండు గంటలకు పైగా విద్యార్థినులతో గడపడంతో వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.జీవితంలో గెలవాలంటే ఇప్పటి నుండే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని లక్ష్య సాధనలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ముందుకు పోవాలనిఅప్పుడే విజయం సాధించగలమని వారికి సూచించారు. అందరూ బాగా చదువుకోవాలని తల్లిదండ్రులకు , గ్రామానికి మన రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. చదువుల్లోనే కాదు ఆటల్లోనే ఇన్నోవేషన్ సైన్స్, రోజురోజుకి పెరుగుతున్న సాంకేతికత నేపథ్యంలో ప్రతి రంగంలో ముందుకు వెళ్ళల్లని మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థినులకు సూచించారు.

# రౌడీ షీటర్ల పట్ల కఠినముగా వ్యవహరించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**తొలి అక్షరం/హనుమకొండ, డిసెంబర్ 24:** ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే రౌడీ షీటర్లపట్ల పోలీసులు కఠినముగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ రోజు ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల ట్రిపుల్ సి పిర్యాదులపై తీసుకుంటున్న చర్యలు, అలాగే కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్ స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రత నియంత్రణ కై పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ప్రజల భద్రత మనందరి బాధ్యతని, ప్రధానంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై నిఘా పెట్టాలని,ముఖ్యంగా పోలీస్ స్టేషన్ కు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్ వెంటరత్నం, ఎస్.ఐలు సురేష్, రవీందర్, శ్రీకాంత్ తోపాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





## ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు..!

**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్24:** గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ స్కూల్ లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్, రామగుండం లయన్స్ క్లబ్ మగువ అధ్యక్షురాలు గాలి సునీత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేకును విద్యార్థులచే కట్ చేసి సీట్లు పంచారు. అనంతరం పాస్టర్ తిమోతి పాల్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ, ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు జననం క్రిస్మస్ రోజున పండుగలా జరుపుకుంటారని చిన్నారి విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. ఇంకా ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అరుణ, ఉపాధ్యాయుని లు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

## జ్ఞానమాలకు ఎంపీని ఆహ్వానించిన అల్ ఇండియా అంబెద్కర్ సంఘం



**తొలి అక్షరం/గోదావరిఖని:** బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, భారత రాజ్యాంగం ఆమోదం పొంది అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన పూలే, అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమానికి మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను ఆహ్వానించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఆదివారం పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపడుతున్నారు.మంగళవారం గోదావరిఖనికి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణని రాష్ట్ర కమిటీ నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, నాయకులు మంతెన లింగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పి మల్లికార్జున్, ముక్క సుదర్శన్, దుబాసి మల్లేష్, తొగరి తిరుపతి తదితరులున్నారు.

## క్రీస్తు జన్మ లోకానికి రక్షణ కరం

**తొలి అక్షరం/పెద్దపల్లి:** క్రీస్తు జన్మ లోకానికి రక్షణకరమని పాస్టర్ సుధీర్ అన్నారు.పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం నవజీవన్ చర్చిలో మందస్తు క్రిస్మస్ వేడుక చర్చి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సుధీర్ దంపతులు క్రిస్మస్ కేక్ కట్ చేసి, కేకులను పంపిణీ చేశారు.చర్చి యువతి, యువకులు క్రీస్తు జన్మను వివరించే గీతాలను ఆలపించారు .అనంతరం సంపక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గిద్యోను, రచయిత పాస్టర్ పల్లె శాంతిరాజ్,చర్చి సంఘ పెద్దలు,యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాక వర్ధంతి వేడుకలు కలెక్టరేట్లో జరుపకపోవడం బాధాఖరం: ఎంపీ

**తొలి అక్షరం/పెద్దపల్లి:** పెద్దపల్లి కలెక్టరేట్లో కాక వర్ధంతి వేడుకలు ( ప్రభుత్వ జీ ఓ ఉన్నప్పటికీ ) అధికారికంగా జరుపకపోవడం బాధాకరం...కాకా నే కాదు యావత్ దళిత జాతినే అవమానపరిచినట్లుగా భావిస్తున్నాం....జిల్లా కలెక్టర్ కుల పిచ్చితో,అగ్రకుల మైండ్ తో పనిచేస్తున్నాడు...జిల్లా ప్రజలే అతనికి తగిన బుద్ధి చెప్తారు....పెద్దపల్లి జిల్లాలో ఎంపీగా నాకు అధికారికంగా సమాచారం ఇవ్వకుండానే ప్రభుత్వ కార్యక్రమాలు చేస్తున్నారు.కలెక్టర్ గా మెజిస్ట్రేట్ హొదాలో ఉండి కనీసం ప్రజా ప్రతినిధిగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన నాకు ప్రోటోకాల్ ఇవ్వకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్న,అయినప్పటికీ ప్రజలు నన్ను ఎంపి గా గెలిపించారు కాబట్టి వారి సమస్యల పై నిరంతరం కృషి చేస్తా,ఈ అంశం పై పార్లమెంటు లో ప్రివిలేజ్ మోషన్ దృష్టికి తీసుకువెళ్తాను.

